# విజిల్ బ్లోయర్ పాలసీ

(పాలసీ నెం. 03.02.01b/P-01/R1)

| రివ్. | తేదీ | జారీచేసిన వారు |
|---|---|---|
| 01 | 03-01-2022 | చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ (సీఈసీ) |

# విజిల్ బ్లోయర్ పాలసీ

## 1. ముందు మాట

a. తన ఉద్యోగులందరూ అత్యున్నత స్థాయి వృత్తి నైపుణ్యం, నిజాయితీ, సమగ్రత, నైతిక ప్రవర్తన కలిగి న్యాయంగా, పారదర్శకంగా తమ విధులు నిర్వర్తిస్తారని కంపెనీ విశ్వసిస్తుంది. ఈ క్రమంలో కంపెనీ టాటా ప్రవర్తనా నియమావళి ("నియమావళి") లంచాలకు వ్యతిరేకం, అవినీతికి వ్యతిరేక (ఎబీఎసీ) విధానాన్ని ఆమోదించింది. ఇది కంపెనీ, దాని ఉద్యోగుల చర్యలను నియంత్రించే సూత్రాలు, ప్రమాణాలను నిర్దేశిస్తుంది. కోడ్‌ను ఉల్లంఘించడం లేదా ఉల్లంఘించే సంభావ్యత అది తక్కువ స్థాయిలో ఉన్నదైనప్పటికీ దానిని కంపెనీ తీవ్రమైన విషయంగా పరిగణిస్తుంది. అలాంటి ఉల్లంఘనలను తెలియజెప్పే ఉద్యోగుల పాత్రను తక్కువ చేయలేం. అలాంటి ఉల్లంఘనలపై ఉద్యోగులు ఫిర్యాదు చేసేందుకు నియమావళిలో వెసులుబాటు ఉంది. అది ఏం చెప్తుందంటే:

"25 ఆందోళనలను తెలియజేయడం

ఉల్లంఘన ఏదైనా జరిగినా లేదా జరుగుతుందని అనిపించినా లేదా తాను పనిచేస్తున్న టాటా కంపెనీ లేదా ఏదైనా ఇతర టాటా కంపెనీల వ్యాపారం లేదా ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని తెలిసినప్పుడు టాటా కంపెనీకి చెందిన ప్రతీ ఉద్యోగి అట్టి విషయాన్ని మేనేజ్‌మెంట్‌కు వెంటనే తెలియజేయాలి".

b. భారతదేశం, విదేశాల్లోని టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (టీపీఎల్)లో పనిచేస్తున్న వారు సహా ఇతర సబ్సిడరీలు, అనుబంధ సంస్థలు, సంయుక్త సంస్థలు, టీపీఎల్‌తో లావాదేవీలు నిర్వహించే థర్డ్ పార్టీలు అన్ని కూడా కంపెనీకి చెందిన అత్యున్నత నైతిక మండలిని సంప్రదించేందుకు ఒక యంత్రాంగాన్ని అందించేందుకు వీలుగా విజిల్ బ్లోయర్ పాలసీ (పాలసీ)ని రూపొందించడం జరిగింది.

డైరెక్టర్లు, సీనియర్ మేనేజర్లు, ఆఫీసర్లు, ఇతర ఉద్యోగులు సహా అన్ని లెవల్స్, గ్రేడ్స్‌లో పనిచేసే వ్యక్తులందరు (వారు పర్మనెంట్, ఫిక్స్‌డ్ టర్మ్ లేదా తాత్కాలిక), కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు, ట్రెయినీలు, ఇంటర్న్లు, సెకండెడ్ స్టాఫ్, క్యాజువల్ వర్కర్లు, ఏజెన్సీ సిబ్బంది, ఏజెంట్లు, లేదా మా కంపెనీతో అనుబంధం కలిగిన ఏ వ్యక్తి అయినా, చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ ఎప్పటికప్పుడు గుర్తించే కంపెనీ తరపున వ్యవహరిస్తున్న వారెవరైనా, (పైన పేర్కొన్న అందరినీ ఉమ్మడిగా **ఉద్యోగి(గులు)** అని పేర్కొనడం జరుగుతుంది) అందరికీ ఈ పాలసీ వర్తిస్తుంది.

**థర్డ్ పార్టీ(ర్టీలు)** అంటే టీపీఎల్‌తో లావాదేవీలు నిర్వహించే వ్యక్తులు లేదా సంస్థలు సహా కస్టమర్లు, సప్లయర్లు, కన్సల్టెంట్లు, ప్రతినిధులు, ఏజెంట్ అడ్వైజర్లు ఇంకా గుర్తు తెలియని వ్యక్తులు కూడా.

2. **నిర్వచనాలు**

ఈ పాలసీలో ఉపయోగించిన కొన్ని ముఖ్యమైన పదాల నిర్వచనాలు దిగువన ఇవ్వబడ్డాయి. పెద్ద అక్షరాల్లో ఉన్న వాటిని నిర్వచించనట్టు అయితే వాటికి ఈ కోడ్‌లో పేర్కొన్న అర్థాలే వర్తిస్తాయి.

a. **ఆడిట్ కమిటీ** అంటే కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్లు కంపెనీల చట్టం, 2013 సెక్షన్ 177 ప్రకారం ఏర్పాటు చేసిన ఆడిట్ కమిటీ
b. **చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్** – అంటే ఆడిట్ కమిటీ చైర్మన్ అందించిన హోదా ప్రకారం మేనేజింగ్ డైరెక్టర్/ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని అర్థం.
c. **చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్** – అంటే చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్/ఆడిట్ కమిటీ చైర్మన్ నియమించిన ఆఫీసర్/ఎగ్జిక్యూటివ్ అని అర్థం.
d. **కోడ్** అంటే టాటా ప్రవర్తనా నియమావళి
e. **ఇన్వెస్టిగేటర్లు** అంటే చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ అధికారమిచ్చిన, నియమించిన, సంప్రదించిన లేదా కలిసి వ్యక్తులు సహ కంపెనీ ఆడిటర్లు, పోలీసులు కూడా ఉంటారు.
f. **రక్షణాత్మక వెల్లడి** అంటే సదుద్దేశంతో చేసిన కమ్యూనికేషన్. అది అనైతిక లేదా అనుచితమైన పనులకు సాక్ష్యంగా చూపేది లేదా వెల్లడించేది అని అర్థం.

g. **సబ్జెక్టు** అంటే ఎవరైనా వ్యక్తికి వ్యతిరేకంగా లేదా వారికి సంబంధించి చేసే రక్షణాత్మక వెల్లడి లేదా దర్యాప్తులో భాగంగా సేకరించిన సాక్ష్యం.
h. **విజిల్ బ్లోయర్** అంటే ఈ పాలసీ కింద రక్షణాత్మక వెల్లడి చేసే ఉద్యోగి లేదా థర్డ్ పార్టీ.
i. **ఏజెంట్** అంటే కంపెనీతో జరిపే కార్యకలాపాల స్వభావంతో సంబంధం లేకుండా, కంపెనీ తరపున ప్రాతినిధ్యం/వ్యవహరించే వారు లేదా నిర్ణయం తీసుకునేవారు ఎవరైనా థర్డ్ పార్టీ. ఏజెంట్లులోకి సేల్స్ ఏజెంట్లు, డిస్ట్రిబ్యూటర్లు, కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, క్లియరింగ్ అండ్ ఫార్వార్డింగ్ ఏజెంట్లు, మొదలైన వారు అందరూ వస్తారు.

3. **పరిధి**

a. ఈ పాలసీ అనేది టాటా ప్రవర్తనా నియమావళి, ఎబీఎసీ పాలసీకి కొనసాగింపు. నమ్మకమైన సమాచారంతో నివేదించడం విజిల్ బ్లోయర్ పాత్ర. వారు దర్యాప్తుదారులు లేదా వాస్తవాలను కనిపెట్టేవారుగా ఉండాల్సిన అవసరం లేదు అలా ఆశించడం కూడా లేదు. అంతే కాదు అలాంటి సందర్భాల్లో వారు దిద్దుబాటు చర్యలు లేదా తగిన సరైన చర్యలను సూచించాలని కూడా కోరుకోవడం లేదు.
b. ఏటువంటి దర్యాప్తు కార్యకలాపాలను విజిల్ బ్లోయర్లు సొంతంగా చేపట్టడానికి వీల్లేదు. అంతే కాదు చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేస్తే తప్ప ఎటువంటి దర్యాప్తు కార్యకలాపాల్లో పాల్గొనే హక్కు వారికి ఉండదు.
c. రక్షణాత్మక వెల్లడిపై ఆ సందర్భాన్ని బట్టి చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ తగిన రీతిలో వ్యవహరిస్తారు.

4. **అర్హత**

ఈ విధానం కింద రక్షణాత్మక వెల్లడి చేసేందుకు కంపెనీకి చెందిన ఉద్యోగులు అందరూ, థర్డ్ పార్టీలు అన్నీ కూడా అర్హత కలిగి ఉంటాయి. రక్షణాత్మక వెల్లడి అనేది కంపెనీకి సంబంధించిన వ్యవహారాలు కావచ్చు లేదా టాటా కంపెనీకి చెందిన ఇతర కంపెనీలకు సంబంధించినది కావచ్చు.

## 5. అనర్హతలు

a. ఇక్కడ పేర్కొన్న విధంగా నిజమైన విజిల్ బ్లోయర్‌లకు అనుచితమైన వ్యవహారాల నుంచి సంపూర్ణమైన రక్షణ కల్పించడం జరుగుతుంది, అలాగే ఈ రక్షణను దుర్వినియోగం చేసినట్టు అయితే దానిపై తగిన క్రమశిక్షణా చర్యలు ఉంటాయి.

b. ఈ విధానం కింద రక్షణ అంటే తప్పు, అబద్ధమని తెలిసి దురుద్దేశంతో చేసే తప్పుడు లేదా అబద్ధపు ఆరోపణలపై విజిల్ బ్లోయర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా కల్పించే రక్షణ కాదు.

c. విజిల్ బ్లోయర్లు చేసే రెండు లేదా అంత కంటే ఎక్కువ రక్షణాత్మక వెల్లడులు, ఆ తర్వాత అవి దురుద్దేశం, పనికి మాలినవి, నిరాధారమైనవి, ద్వేషపూరితమైనవి లేదా సదుద్దేశంతో చేసినవి కావని గుర్తించినట్టు అయితే ఈ విధానం కింద వారిని తదుపరి రక్షణాత్మక వెల్లడులు చేసేందుకు అనర్హులుగా ప్రకటించడం జరుగుతుంది. తెలిసి తప్పుడు ఫిర్యాదు లేదా ఆరోపణలు చేసే విజిల్ బ్లోయర్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ఇందులో జరిమానా, సస్పెన్షన్, ఉద్యోగం నుంచి తొలగింపు వంటివి కూడా ఉంటాయి.

## 6. ప్రొసీజర్

a. ఆర్థిక/అకౌంటింగ్ వ్యవహారాలకు సంబంధించిన అన్ని రక్షణాత్మక వెల్లడులను దర్యాప్తు కోసం చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్‌కు నివేదించాలి.

b. ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ సభ్యులు, గ్రేడ్ B ఉద్యోగులు, మేనేజింగ్ డైరెక్టర్‌కు నేరుగా రిపోర్టు చేసే వారికి సంబంధించిన రక్షణాత్మక వెల్లడులను కంపెనీకి చెందిన ఆడిట్ కమిటీ ఛైర్మన్‌కు తెలియజేయాలి. మిగిలిన ఉద్యోగులకు సంబంధించిన విషయాలను చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్‌కు నివేదించాలి.

c. కంపెనీకి చెందిన చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్ కాంటాక్ట్ వివరాలు కంపెనీకి చెందిన ఇంట్రానెట్‌లో, కంపెనీ వెబ్‌సైట్‌లో శాశ్వతంగా డిస్‌ప్లే చేయడం జరుగుతుంది. ఉద్యోగులందరికీ ఈ విషయాన్ని వారు కంపెనీలో చేరే సమయంలో తెలియజేయడం జరుగుతుంది.

d. ఆడిట్ కమిటీ ఛైర్మన్ లేదా చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్ లేదా చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్‌కు కాకుండా కంపెనీకి చెందిన ఎగ్జిక్యూటివ్ ఎవరైనా రక్షణాత్మక వెల్లడి అందుకున్నట్లు అయితే అట్టి దానిపై తగిన చర్యల నిమిత్తం చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్‌కు పంపించాలి. అట్టి విజిల్ బ్లోయర్ గుర్తింపును కాపాడేందుకు తగిన జాగ్రత్తలు తీసుకొని గోప్యంగా ఉంచాలి.

e. రక్షణాత్మక వెల్లడి అన్నది వీలైనంత మటుకు లిఖితపూర్వకంగా ఉండాలి. చూపిన సమస్యను స్పష్టంగా అర్థం చేసుకునేందుకు అది టైప్ అయినా చేసి ఉండాలి లేదా చక్కగా చదవగలిగే చేతి రాతతో ఇంగ్లిష్, హిందీ లేదా సదరు విజిల్ బ్లోయర్ పనిచేసే ప్రాంతంలోని ప్రాంతీయ భాషలో రాయాలి.

f. రక్షణాత్మక వెల్లడి చేసే విజిల్ బ్లోయర్ పంపించే కవరింగ్ లెటర్‌లో తమ గుర్తింపును తెలియజేయాలి. చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ కౌన్సిల్ ఆ కవరింగ్ లెటర్ తొలగించి దర్యాప్తు నిమిత్తం దర్యాప్తుదారులకు కేవలం ఆ రక్షణాత్మక వెల్లడిని మాత్రమే పంపించాలి.

g. విజిల్ బ్లోయర్‌ను ఇంటర్వ్యూ చేసేందుకు అవకాశం ఉండదు కాబట్టి గోప్యంగా పంపించే వెల్లడులను సాధారణంగా స్వీకరించడం జరగదు. కాని, ఎవరైనా గుప్త విజిల్ బ్లోయర్ తన ఫిర్యాదుకు బలం చేకూర్చేలా నిర్దిష్టమైన, కచ్చితమైన సమాచారం అంటే నిందిత మోసగాళ్లు, ప్రదేశం, ఘటన రకం, ఆ విషయం తెలిసిన ఇతర ఉద్యోగులు, నిర్దిష్టమైన సాక్ష్యం, దానితో ముడిపడి ఉన్న మొత్తం వంటివి అందించినట్లు అయితే అట్టిదానిని ఈ విధానం కింద రక్షణాత్మక వెల్లడిగా తన స్వీయ విచక్షణ మేరకు చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ నిర్ణయించి అంగీకరించవచ్చు.

h. రక్షణాత్మక వెల్లడి అనేవి వాస్తవంగా ఉండాలి కాని ఊహాజనితంగా లేదా ముగింపు స్వభావం కలిగి ఉండకూడదు. ఆ సమస్యకు సంబంధించిన స్వభావాన్ని, పరిధిని తగిన రీతిలో మదింపు చేసేందుకు, ప్రాథమిక దర్యాప్తు ప్రక్రియ అత్యవశ్యత కోసం ఆ సమాచారం వీలైనంత వరకు నిర్దిష్టంగా ఉండాలి.

i. దిగువ పొందుపరిచిన రీతిలో అందరికీ లేదా ఎవరికైనా ఫిర్యాదు చేయవచ్చు.

- ఈమెయిల్: tpl-whistleblower@tataprojects.com
- దిగువ చిరునామాకు లేఖ రాయవచ్చు:

  చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్/చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఆడిట్ కమిటీ ఛైర్మన్

  టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్

  1, బోల్‌వర్డ్ స్ట్రీట్, లేక్ బోల్‌వర్డ్ రోడ్,

  హీరానందాని బిజినెస్ పార్క్, పొవై, ముంబయి – 400 076, ఇండియా

7. దర్యాప్తు

a. ఈ పాలసీ కింద నివేదించిన అన్ని రక్షణాత్మక వెల్లడులను కంపెనీకి చెందిన చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ నిశితంగా దర్యాప్తు చేపట్టడం జరుగుతుంది.
b. ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్‌కు చెందిన లేదా సంబంధించిన రక్షణాత్మక వెల్లడులపై ఆడిట్ కమిటీ స్వయంగా దర్యాప్తు జరుపుతుంది.
c. దర్యాప్తు కోసం ఇతర దర్యాప్తుదారుల ప్రమేయానికి సంబంధించి చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ / ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ తన విచక్షణ మేరకు పరిగణనలోకి తీసుకుంటుంది.
d. దర్యాప్తు జరపాలని చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్/చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ / ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్/ఆడిట్ కమిటీ చైర్మన్ నిర్ణయాన్ని నిందారోపణగా భావించరాదు. ఆ దర్యాప్తు వాస్తవాన్ని కనుగొనే ఒక తటస్థ ప్రక్రియగా భావించాలి. ఒక తప్పుడు లేదా అనైతిక చర్యకు పాల్పడినట్టు విజిల్ బ్లోయర్ భావనను దర్యాప్తు సమర్థించకపోవచ్చు.
e. చట్టపరమైన, దర్యాప్తుపరంగా అవసరమైన దాన్ని బట్టి సబ్జెక్టు గుర్తింపును వీలైనంత వరకు రహస్యంగా ఉంచడం జరుగుతుంది.
f. దర్యాప్తు సమయంలో సబ్జెక్టు తన వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించబడుతుంది.
g. చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ / ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ లేదా ఇతర దర్యాప్తుదారులకు దర్యాప్తు సందర్భంగా ఎంత మేరకు అయితే సహకరించాలో అంత వరకు సహకరించడం సబ్జెక్టు బాధ్యత. ఊరికేనే అపరాధాన్ని అంగీకరించాల్సిన అవసరం లేదు.
h. చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ / ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ మరియు/లేదా ఆడిట్ సభ్యులు కాకుండా తమకు నచ్చిన వ్యక్తి లేదా వ్యక్తులను సంప్రదించే హక్కు సబ్జెక్టుకు ఉంటుంది. దర్యాప్తు ప్రక్రియలో తన తరపున ప్రాతినిధ్యం వహించేందుకు సొంత ఖర్చులతో న్యాయప్రతినిధిని ఏర్పాటు చేసుకునే స్వేచ్ఛ సబ్జెక్టుకు ఎప్పుడూ ఉంటుంది.

i. దర్యాప్తులో జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన బాధ్యత సబ్జెక్టుపై ఉంటుంది. సాక్ష్యాలను దాచిపెట్టడం, నాశనం చేయడం లేదా తారుమారు చేయడం, సాక్ష్యులను ప్రభావితం చేయడం, వారిని బెదిరించడం, భయపెట్టడం, వారికి నేర్పించడం వంటి పనులకు సబ్జెక్టు పాల్పడరాదు.

j. అలా చేయరాదని బలమైన కారణాలు ఉంటే తప్ప దర్యాప్తు నివేదికలో విషయాలపై స్పందించేందుకు సబ్జెక్టుకు అవకాశం కల్పించడం జరుగుతుంది. ఆరోపణకు మద్దతుగా తగిన సాక్ష్యం ఉంటే తప్ప ఒక సబ్జెక్ట్‌పై తప్పు ఆరోపణలను పరిగణించడం జరగదు.

k. సాధారణంగా రక్షణాత్మక వెల్లడి అందిన 90 రోజుల్లోపు దర్యాప్తు పూర్తి చేయడం జరుగుతుంది.

## 8. రక్షణ

a. ఈ పాలసీ కింద రక్షణాత్మక వెల్లడి చేసినందుకు విజిల్ బ్లోయర్‌కు ఎలాంటి అన్యాయం జరగదు. విజిల్ బ్లోయర్లకు వ్యతిరేకంగా చూపే వివక్ష, వేధింపులు, బలిపశువులు చేయడం లేదా ఉద్యోగంలో అన్యాయంగా వ్యవహరించడం వంటి చర్యలను ఒక విధానంగా కంపెనీ ఎప్పుడూ ఖండిస్తుంది. ప్రతీకారం, ఉద్యోగం నుంచి టెర్మినేట్/సస్పెండ్ చేస్తామని బెదిరించడం లేదా భయపెట్టడం, క్రమశిక్షణా చర్యలు, బదిలీ, డిమోషన్, ప్రమోషన్‌కు నిరాకరించడం సహా విజిల్ బ్లోయర్ తన విధులు నిర్వహించకుండా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అధికారాన్ని ఉపయోగించి అడ్డుకోవడం, మరిన్ని రక్షణాత్మత వెల్లడులు చేయకుండా విజిల్ బ్లోయర్‌ను అడ్డుకోవడం వంటి అనుచిత చర్యల నుంచి విజిల్ బ్లోయర్లకు కంపెనీ పూర్తి రక్షణ అందిస్తుంది. రక్షణాత్మక వెల్లడి చేసిన కారణంగా విజిల్ బ్లోయర్‌కు ఎదురయ్యే సమస్యలను తగ్గించేందుకు కంపెనీ అన్ని చర్యలు తీసుకుంటుంది. అంతే కాదు క్రిమినల్ లేదా క్రమశిక్షణా చర్యల కింద విజిల్ బ్లోయర్ సాక్ష్యం ఇవ్వాల్సి ఉంటే, ఆ ప్రక్రియకు సంబంధించి తగిన సలహాను విజిల్ బ్లోయర్ పొందేందుకు కంపెనీ ఏర్పాటుచేస్తుంది.

b. పైన పేర్కొన్న క్లాజు ఉల్లంఘన జరిగిందని విజిల్ బ్లోయర్ చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ కౌన్సిల్‌కు నివేదించినట్టు అయితే వారు దానిపై దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవడం/సిఫార్సు చేయడం జరుగుతుంది.

c. చట్టం అనుమతించిన మేరకు విజిల్ బ్లోయర్ గుర్తింపును వీలైనంత మటుకు రహస్యంగా ఉంచడం జరుగుతుంది. చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ నియంత్రణలో లేని కారణాలతో (ఉదా. దర్యాప్తుదారులు చేపట్టే దర్యాప్తు సందర్భంలో) విజిల్ బ్లోయర్ల గుర్తింపు వెల్లడి అయ్యే అవకాశం ఉందని వారిని హెచ్చరిస్తున్నాం.

d. సదరు దర్యాప్తులో సహకరించే ఇతర ఉద్యోగులకు కూడా విజిల్ బ్లోయర్‌తో సమానమైన రక్షణ అందించడం జరుగుతుంది.

**9. దర్యాప్తుదారులు**

a. వాస్తవాలను గుర్తించేందుకు, విశ్లేషించేందుకు దర్యాప్తుదారులు ఒక ప్రక్రియను చేపట్టాలి. దర్యాప్తుదారులు తమ దర్యాప్తులో భాగంగా, ఆ పరిధి మేరకు తమ అధికారాన్ని, తెలుసుకునే హక్కును చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్/ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ నుంచి పొందుతారు.

b. దర్యాప్తునకు అవసరమైన మేరకు తగిన సాంకేతికపరమైన, ఇతర వనరులను పొందవచ్చు. వాస్తవాన్ని కనుగొనే విషయంలోనూ గ్రహించే విషయంలోనూ దర్యాప్తుదారులు స్వతంత్రంగా, నిష్పాక్షికంగా వ్యవహరించాలి. న్యాయవర్తన, నిష్పాక్షికత, సంపూర్ణత, నైతిక ప్రవర్తనతో పాటు చట్టపరమైన, వృత్తిపరమైన ప్రమాణాలు అనుసరించే బాధ్యత కూడా దర్యాప్తుదారులపై ఉంటుంది.

c. ప్రాథమిక సమీక్షలో నిర్ధారణ జరిగిన తర్వాత దర్యాప్తు ప్రారంభించడం జరుగుతుంది:

i. సదరు ఆరోపిత చర్య తగని లేదా అనైతిక చర్య లేదా ప్రవర్తన కిందకు రావడం

ii. సదరు ఆరోపణపై దర్యాప్తు జరిపేందుకు తగిన నిర్దిష్టమైన సమాచారం అందుబాటులో ఉండటం లేదా చీఫ్ ఎథిక్స్ ఆఫీసర్/చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ అభిప్రాయం మేరకు సదరు వ్యవహారం దర్యాప్తునకు తగినదిగా భావించడం

**10. నిర్ణయం**

తగని లేదా అనైతిక పని జరిగినట్టుగా దర్యాప్తులో తేలినట్టు అయితే, అట్టి దానిపై క్రమశిక్షణా లేదా దిద్దుబాటు చర్య చేపట్టాలని ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్‌కు ఆడిట్ కమిటీ చైర్మన్/చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ సిఫార్సు చేయవచ్చు. ఈ పాలసీ కింద చేపట్టిన దర్యాప్తులో భాగంగా తేలిన ఫలితానికి అనుగుణంగా సబ్జెక్టుపై చేపట్టే

క్రమశిక్షణా లేదా దిద్దుబాటు చర్యలకు వర్తించే సిబ్బంది లేదా స్టాఫ్ కట్టుబడి ఉండాలి. ఇది కంపెనీ విధానాల్లో నిర్వచించిన క్రమశిక్షణాచర్యల్లో ఉంటుంది.

**11. రిపోర్టింగ్**

కేసులకు సంబంధించిన స్థితి ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ కన్వీనర్ నిర్వహిస్తారు, వాటికి సంబంధించిన స్థాయి, దర్యాప్తు ఫలితాలు, చేపట్టే దిద్దుబాటు చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికను ఆడిట్ కమిటీకి సమర్పించాలి.

**12. డాక్యుమెంట్లు కలిగి ఉండటం**

లిఖితపూర్వకంగా ఉన్న అన్ని రక్షణాత్మక వెల్లడలు, లేదా డాక్యుమెంట్ చేసినవాటితో సహా దర్యాప్తు ఫలితాలను కంపెనీ కనీసం ఏడు సంవత్సరాలు తన దగ్గరే ఉంచుకుంటుంది.

**13. సవరణ**

ఈ పాలసీ అమలును పర్యవేక్షించడంతో పాటు సమీక్షించడం, ఈ పాలసీలో మార్పులు తీసుకురావడం వంటివి ఎపెక్స్ ఎథిక్స్ కౌన్సిల్ చూస్తుంది.